# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12బుధవారం 25డిసెంబర్2024

Digital Edition


## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు




ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ధి దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. ఇవాళ(మంగళవారం) ఖమ్మంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడుతూ... 80 లక్షల మంది ఇందిరమ్మఇళ్ల కోసం దరఖాస్తు పెట్టుకున్నారని చెప్పారు. ఇందిరమ్మ యాప్‌ను ఏర్పాటు చేసి లబ్ధిదారుల వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులను కూడా వినియోగిస్తామని అన్నారు. ఇందిరమ్మఇళ్ల కోసం ప్రత్యేక డిజైన్ అంటూ ప్రభుత్వం ఏం నిర్ణయించలేదని చెప్పారు. ఎవరికి ఇష్టం వచ్చినట్టుగా వారు నిర్మించుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం ఒక్క అడుగు వెనక్కి వేయదని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఉండొద్దని చెప్పారు. రాబోయే రెండు రోజుల్లో ఒక వెబ్ సైట్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి చీఫ్ నియామకంపై కాంగ్రెస్ ఆందోళన



ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ మరియు మల్లికార్జున్ ఖర్గే జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) చైర్‌పర్సన్ నియామకానికి సంబంధించి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.ఎంపిక ప్రక్రియలో లోపాలు ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వ దృష్టికోణం పరస్పర సంప్రదింపులు జరపలేదని వారు అన్నారు.ఎన్‌హెచ్‌ఆర్‌సి చైర్‌పర్సన్ నియామకానికి, రాహుల్ గాంధీ మరియు ఖర్గేలు జస్టిస్ రోహింటన్ ఫాలీ నారిమన్ మరియు జస్టిస్ కుట్టియిల్ మాథ్యూ జోసెఫ్ పేర్లను ప్రతిపాదించారు. అయితే, కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి రామసుబ్రమణియన్‌ను ఈ పదవికి ఎంపిక చేయడం ప్రతిపక్షం అభ్యంతరాలకు దారితీసింది.కాంగ్రెస్ నేతలు ఎంపిక ప్రక్రియలో ప్రాంతీయ, మత, కుల ప్రాధాన్యత ఇవ్వకపోవడం పట్ల తీవ్రంగా స్పందించారు. 'ఈ ఎంపిక ప్రభుత్వం మానవ హక్కుల ప్యానెల్ విషయంలో తొలగింపు విధానాన్ని పాటించిందనడానికి నిదర్శనం' అని వారు ఆరోపించారు. గాంధీ, ఖర్గేలు సభ్యులుగా జస్టిస్ ఎస్ మురళీధర్ మరియు జస్టిస్ అకిల్ అబ్దుల్ హమీద్ ఖురేషీల పేర్లను సూచించారు. వీరిద్దరూ మానవ హక్కుల పరిరక్షణలో ఉన్నత ట్రాక్ రికార్డును కలిగి ఉన్నారని వారు వివరించారు.

## వాట్సప్‌లోనే డాక్యుమెంట్ స్కానింగ్....




ప్రజా గొంతుక డెస్క్ మెసేజింగ్ కోసమే కాదు, ముఖ్యమైన డాక్యుమెంట్లు పంపేందుకు చాలా మంది యూజర్లు వాట్సప్ నే ఆశ్రయిస్తారు. అయితే సాధారణంగా డాక్యుమెంట్లు స్కాన్ చేయాలంటే కచ్చితంగా ఇతర స్కానింగ్ టూల్స్, అప్లికేషన్లపై ఆధారపడాల్సిందే.ఏదో ఒక యాప్‌ను ఎంచుకొని డాక్యుమెంట్లు స్కాన్ చేసి సైజ్, క్వాలిటీ ఎంచుకొని, సేవ్ చేసి డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. దీని కోసం ఎక్కువ సమయం వృథా అవుతోంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు వాట్సప్ కొత్త డాక్యుమెంట్ స్కానింగ్ ఫీచర్‌ను తీసుకొచ్చింది. దీంతో నేరుగా వాట్సప్‌లోనే డాక్యుమెంట్లను స్కాన్ చేయొచ్చు.డాక్యుమెంట్ స్కానింగ్‌ను సులభతరం చేయడం కోసం వాట్సప్ ఈ కొత్త ఫీచర్ తీసుకొచ్చిందని వాబీటా ఇన్ఫో తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను కూడా పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ ఎంపిక చేసిన లేటెస్ట్ వెర్షన్ యాపిల్ యూజర్లకు అందుబాటులోకి వచ్చింది. త్వరలోనే మిగిలిన వారందరికీ అందుబాటులోకి రానుంది. డాక్యుమెంట్ షేరింగ్ మెనూలో కొత్తగా ఈ "స్కాన్" ఆప్షన్ కనిపించనుంది. దీని సాయంతో కావాల్సిన డాక్యుమెంట్లను ఫోన్‌లోని కెమెరాతో చిటికెలో స్కాన్ చేయొచ్చు. ప్రివ్యూ ఆప్షన్ కూడా ఉందని వాబీటా పేర్కొంది. ఎమర్జెన్సీ సమయంలో డాక్యుమెంట్లు పంపేందుకు ఈ ఫీచర్ ఉపయోగకరంగా ఉంటుంది. స్కానింగ్ కోసం ఇతర ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది కనుక సమయం వృథా కాదు.




## క్రిస్మస్ స్పెషల్ ఆఫర్లు

### ప్రకటించిన ఆకాశ ఎయిర్

ప్రజా గొంతుక డెస్క్ క్రిస్మస్ సందర్భంగా కస్టమర్లకు ప్రముఖ ప్రైవేట్ విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్ డిస్కౌంట్లు ప్రకటించింది. 2025 జనవరి ఏడో తేదీ నుంచి విమాన యానం చేసే వారు ఈ డిస్కౌంట్లు పొందొచ్చు.నాన్ స్టాప్, ఆకాశ ఎయిర్ నెట్ వర్క్ పరిధిలో ఎక్కడికి వెళ్లినా, వన్ వే, రౌండ్ ట్రిప్ టికెట్లకు ఈ ఆఫర్ వర్తిస్తుంది. జాతీయ, అంతర్జాతీయ రూట్లలో టికెట్లపై డిస్కౌంట్ ఆఫర్ చేసింది. దేశీయ రూట్లలో టికెట్లపై రూ.1,499 (వన్ వే ) నుంచి ప్రారంభం అవుతుంది. ఈ నెల 24 నుంచి 26 మధ్య 'సేవర్', 'ఫ్లెక్సీ' ధరలపై టికెట్ బుకింగ్ చేసుకున్న వారికి ఈ డిస్కౌంట్ వర్తిస్తుంది. విదేశాలకు వెళ్లే ప్రయాణికులు 'హాలీడే25 కోడ్ ఉపయోగిస్తే 25 శాతం డిస్కౌంట్ పొందొచ్చు.ప్రస్తుతం ఆకాశ ఎయిర్ 22 దేశీయ, ఐదు విదేశీ నగరాల మధ్య విమాన సర్వీసులు నడుపుతున్నది. ఆకాశ ఎయిర్ వెబ్ సైట్ మొబైల్ యాప్, ట్రావెల్ పార్టనర్లతోపాటు అన్ని చానెల్స్‌లోనూ విమాన టికెట్లు బుకింగ్ చేసుకోవచ్చు. దేశీయంగా ముంబై, అహ్మదాబాద్, చెన్నై, కోచి, ఢిల్లీ, గువాహటి, అగర్తల, పుణె, లక్నో, గోవా, హైదరాబాద్, వారణాసి, బాగ్డొర, భువనేశ్వర్, కోల్ కతా, పోర్ట్ బ్లయర్, అయోధ్య, గ్వాలియర్, శ్రీనగర్, ప్రయాగ్ రాజ్, గోరఖ్ పూర్ తోపాటు దోహ్ (ఖతార్), సౌదీ అరేబియాలోని జెడ్డా, రియాద్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లోని అబుదాబి, కువైట్ సిటీలకు విమాన సర్వీసులు నడుపుతోంది.



## సన్న వడ్లకు 939 కోట్ల బోనస్..

### 3.36 లక్షల రైతులకు లబ్ధి..!

ప్రజా గొంతుక డెస్క్ సన్న రకాల వరి సాగు రైతుల పంట పండించింది. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే రూ.10,149 కోట్ల ధాన్యం కొనుగోళ్లు చేసింది. ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం ఈసారి సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లించింది.సన్న రకాల వరి సాగును ప్రోత్సహించటంతో పాటు బోనస్ చెల్లింపు రైతులకు అదనంగా లబ్ధి చేకూర్చింది. రాష్ట్రంలో దాదాపు 3.36 లక్షల మంది రైతులు ఈ సారి సన్న వడ్ల బోనస్ అందుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 18.78 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసింది. వీటికి అదనంగా ఇచ్చే బోనస్ ప్రకారం రూ.939 కోట్ల బోనస్ చెల్లించాల్సి ఉండగా.. ఇప్పటికే రూ.591 కోట్లు చెలింపులు చేసింది.రాష్ట్రంలో ఇప్పటివరకు 47.01 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. అందులో 28.23 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 18.78 లక్షల మెట్రిక్ టన్నులు సన్న రకం. గత ఏడాది 2023 ఖరీఫ్ సీజన్లో 41.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా.. ఈ ఏడాది అంతకంటే 6 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువ ధాన్యం కొనుగోలు చేసింది. మొత్తం ఇప్పటివరకు రూ.10903 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. అందులో రూ.10,149 కోట్ల చెల్లింపులు చేసింది. మొత్తం 8.84 లక్షల మంది రైతుల నుంచి ఈసారి ధాన్యం సేకరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఈసారి 8318 కేంద్రాల్లో కొనుగోళ్లు చేపట్టింది



# ఎల్ వో సిచెక్కులనుపంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే

ఎల్ వో సి ద్వారా 795000 విలువైన చెక్కులు పంపిణీ ప్రజా గొంతుక డిసెంబర్ 24 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

దమ్మపేట మండలం గుండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిర్వహించిన ప్రజాపాలనలో అశ్వారావుపేట నియోజకవర్గంలో వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం దమ్మపేట గ్రామానికి చెందిన భూక్య ఏసు కుమార్తె అత్యవసర సర్జరీ కోసం ఏడులక్షల యాభైవేల రూపాయలు,అదే గ్రామానికి చెందినజక్కా వెంకటేశ్వరరావు కి చికిత్స కోసం నలభై ఐదువేల రూపాయల ఎల్ఓసీ చెక్కులను అందించి హైదరాబాద్ లో ఉచిత ట్రీట్మెంట్ కోసం పంపించడం జరిగింది.

# గురుదేవ్ విద్యాలయంలో ఆపార్ పై అవగాహనా సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గురుదేవ్ విద్యాలయం లో ఉదయం 10 గంటలకు ఆపార్ కార్డు జనరేట్ చేయడం పై విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన మరియు సందేహ నివృత్తి కొరకు ఆపార్ అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి చర్ల మండల విద్యా శాఖాధికారి పరిటాల.వెంకటరమణ చర్ల మండల స్థాయి లోఆపార్ కార్డ్ జనరేట్ చేయుటకు ఆపార్ స్ట్రాంగ్ పర్సన్ గా నియమించబడిన యాదగిరి ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరై, తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేసారు. ఎం.ఈ.ఓ వెంకట రమణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతీ విద్యార్థికి ఈ ఆపార్ కార్డ్ తప్పనిసరి అని,వీటిలో ఎటువంటి తప్పులు లేకుండా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. ఆపార్ స్ట్రాంగ్ పర్సన్ యాదగిరి తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేసారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఆపార్ కార్డ్ లో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్న సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.అంతేగాక ఇది ప్రతి విద్యార్థి భవిష్యత్తు కు సంబంధించినది కనుక ప్రతి ఒక్కరూ సహకరించ గలరని కోరారు. కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ని వెంటనే బర్త్ రఫ్ చేయాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి వినత్ పత్రం ఇచ్చిన కాంగ్రెస్ శ్రేణులు
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

మంగళవారం ఏఐసీసీ టీపీసీసీ పిలుపు మేరకు మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు.రాజ్యాంగ నిర్మాత డా .బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ. ఐబీ చౌరస్తాలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన నిర్వహించినారు అనంతరం తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి , ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ కి వినత్ పత్రం అందజేసినారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, లక్షెటిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు. పాల్గొన్నారు



# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీకి కొండా కౌశిక్ రాజీనామా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



పనిచేసే వారికి కాకుండా పని చేయని వారికి ప్రాధాన్యత ఇవ్వడమే రాజీనామాకు ప్రధాన కారణం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంద పార్టీ చర్ల మండల కార్యదర్శి తన బాధ్యతలకు మరియు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పత్రికా ప్రకటనలో తెలిపారు.పనిచేసే వారికి కాకుండా ఏ మాత్రం పనిలో లేనటువంటి పనిచేయునటువంటి వారికి పై నాయకత్వం ప్రాధాన్యత ఇవ్వడమే కారణమని అన్నారు.ఆత్మగౌరవం దెబ్బతిన్నచోట ఒక్క క్షణము కూడా ఉండవలసిన అవసరం నాకు లేదని తెలిపారు.ఇన్ని రోజులు పార్టీలో పని చేసే సందర్భంలో సహకరించిన ప్రజలకు మరియు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

# సిఎంఆర్ చెక్కులను పంపిణీ చేసిన డిసిసి అధికార ప్రతినిధి రవీందర్ రావు

ప్రజా గొంతుకు న్యూస్ నర్సంపేట




నర్సంపేటలో ని 20వ డివిజన్ లో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఉన్నటువంటి కోడెం భాగ్యమ్మ %ఎ/శ్రీ% మల్లేష్ 33500/- రూపాయల చెక్కును శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశల మేరకు నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు ఆధ్వర్యంలో చెక్కుపంపిణీ చేశారుఈ కార్యక్రమంలో భాగంగా 20వ డివిజన్ కౌన్సిలర్ ములుకల వినోద సాంబయ్య డివిజన్ అధ్యక్షులురామగోని శ్రీనివాస గౌరరెడ్డి సుదర్శనురెడ్డి మహేందర్ ములుకల మనిషతదితరులు పాల్గొన్నారు

# సెయింట్ జోసెఫ్ పాఠశాలనందు ఘనంగా- క్రిస్మస్ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :నాగార్జున సాగర్ నియోజక వర్గం:డిసెంబర్:24

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్, హిల్ కాలనీ యందు గల స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాల నందు ది. 21.12.2024 న క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, దీనిలో భాగంగా ది.23.12.2024 న ఉ.గం. 10.30 ని.లకు పేదలకు దుప్పట్లు, పండ్లు మరియు కేకులు పంచిపెట్టి పాఠశాల యాజమాన్యం వారు తమ సేవా తత్పరను చాటుకున్నారు. క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను తెలియచేసి, వారిని ఆనంద పరిచారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ లలిత, సిస్టర్ మథీన, సిస్టర్ క్లార, సిస్టర్ ప్రియ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం: గుంటి వీర ప్రకాష్.

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 24 నర్సంపేట

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణంలోని 24వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ముఖ్య లక్ష్యం నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల అమలులో భాగంగాఅర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే జరపడం జరిగింది.గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తారని 10 సంవత్సరాలు ఎదురు చూసిన ప్రజలకు నిరాశ మిగిలింది. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతుంది అందుకుగాను ఎస్సీ ఎస్టీ లకు 6 లక్షలు బీసీ మరియు ఇతరులకు 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కొరకు అందిస్తుంది.సర్వే కార్యక్రమంలో సర్వే అధికారిని గొట్టే భారతి , వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్.ఆర్.డిజి పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రాంనగర్ లోని ఎస్ ఆర్ డి జి పాఠశాలలో మంగళవారం నాడు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యస్.ఆర్ కొత్తగూడెం జోనల్ ఇంచార్జ్ సతీష్ మాట్లాడుతూ మన పాఠశాలలో కులాలకు,మతాలకు అతీతంగా ప్రతి పండుగ యొక్క విశేషతలు తెలుపుతూ విద్యార్థులకు వివిధ సంస్కృతి సాంప్రదాయాలను పరిచయం చేయడం విద్యలో ఒక భాగమని,అందులో భాగంగానే ఈనాటి సెమీ క్రిస్మస్ వేడుకలు అని కొనియాడారు.విద్యార్థులు కూడా యేసు వలే సహనాన్ని కలిగి ఉండాలని సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాల యేసు ఆగమనాన్ని తెలుపుతూ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల వివిధ వేషధారణ శాంటా క్లాస్ నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.డిజి ప్రిన్సిపల్ తిరుమల్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇక మీదట ప్రీమియర్స్‌కు,టికెట్ల రేట్ల పెంపు ఉండదు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



అల్లు అర్జున్ కష్టాల్లో ఉన్న సమయంలో చిరంజీవి షాకింగ్ వీడియో వైరల్ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హాట్ టాపిక్‌గా మారారు. ఆయన నటించిన 'పుష్ప-2' సినిమా ప్రీమియర్ షోస్ రోజున ఎటువంటి సమాచారం లేకుండా సంధ్య థియేటర్ దగ్గరకు వెళ్లడంతో అక్కడ భారీ తొక్కిసలాట ఏర్పడింది. ఈక్రమంలో ఓ మహిళ మరణించారు. ఓ బాబుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయంలో అల్లు అర్జున్‌తో పాటు, సంధ్య థియేటర్ యాజమాన్యంపై కూడా కేసులు నమోదయ్యాయి. ఈ ఘటనలో అల్లు అర్జున్‌పై ఎఫైర్ నమోదు కావడంతో పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు.భారీ ట్విస్ట్‌ల మధ్య అల్లు అర్జున్ బెయిల్‌పై బయటకు వచ్చారు. 4 వారాల మధ్యంతర బెయిల్‌తో పాటు, రూ.50 వేల పూచీకత్తుతో పర్సనల్ బాండ్ మీద విడుదల చేయడం జరిగింది.అయినప్పటికి ఈ వివాదం ముగియలేదు.థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో మహిళ మరణించిన ఘటనను కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది.సీఎం రేవంత్ రెడ్డి, అసెంబ్లీ సాక్షిగా తెలుగు అల్లు అర్జున్‌తో పాటు, ఇండస్ట్రీ పెద్దలపై విమర్శలు గుప్పించారు. తాను సీఎంగా ఉన్న సమయంలో ఇక మీదట ప్రీమియర్స్‌కు, టికెట్ల రేట్ల పెంపు ఉండదని అనుమతి ఇవ్వబోనని తేల్చిచెప్పారు.రేవంత్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా అల్లు అర్జున్ మీడియా సమావేశం నిర్వహించారు. దీంతో ఈ వివాదం మరింత పెద్దగా మారింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అల్లు అర్జున్ వివాదం కాకరేపుతున్న సమయంలో చిరంజీవి వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. చిరంజీవి తమ పెరట్లో పండించిన సొర కాయ గురించి ఓ వీడియో చేశారు. దీంతో ఈ వీడియోపై నెటిజన్లు రకరకాలుగా రియాక్ట్ అవుతున్నారు.




# క్రిస్మస్ వేడుకలో ముఖ్యఅతిథి పాల్గొన్న గౌ॥శ్రీడా భూక్య మురళి నాయక్

ప్రజా గొంతుక/ కేసముద్రం/ డిసెంబర్/ 24

కేసముద్రం మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో క్రిస్మస్ ప్రేమ విందు కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా క్రిస్మస్ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ తెలిపారు. క్రైస్తవ శ్మశాన వాటికల నిర్మాణానికి కృషి చేస్తాం అన్ని అన్నారు.ఆర్థిక అసమానతలు తగ్గించేలా కలిసి పనిచేద్దాం' అని అన్నారు.దేశంలో ఒక్కరికి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని స్పష్టం చేశారు. కేంద్ర హెూమ్ మంత్రి రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ గారిని అవమానించడం సిగ్గు చేటని వెల్లడించారు కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్ల నాగేశ్వరరావు, మాజి జడ్పీటీసీ బండారు వెంకన్న,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు దయాకర్, ఇనుగుర్తి మండల అధ్యక్షులు సతీష్, పట్టణ అధ్యక్షులు మురళీ, యూత్ నాయకులు అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నక్కల గండి ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న గ్రామాల ప్రజలను పూర్తిస్థాయిలో ఆదుకుంటాం

## ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-





ఎంపిక చేసిన ప్రభుత్వ స్థలంలో అన్ని మౌలిక వసతులతో ఆదర్శవంతమైన ఆర్ అండ్ ఆర్ కాలనీని నిర్మిస్తాం, ముంపు గ్రామాలను ఆదుకోవడంలో కీలక చర్యలు,ముంపు గ్రామాల ప్రజలు సహకరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.రాజకీయాలకతీతంగా ప్రజల కోసం సేవ,రాజకీయాలకతీతంగా నక్కల గండి ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న గ్రామాల ప్రజలను పూర్తిస్థాయిలో ఆదుకుంటాం,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నక్కలగండి ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న నక్కలగండి తండా, మర్లపాడు తండా, కేశ్య తండా, మన్నేవారి పల్లి గ్రామాల నిర్వాసితులకు రాజకీయాలకతీతంగా ఆదుకుంటామని, ఆర్ అండ్ ఆర్ ద్వారా భూ సేకరణ, ఇండ్లను నిర్మాణానికి అచ్చంపేట మండలం హాజీపూర్ గ్రామంలో అనుకూలమైన ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేయడం జరిగిందని, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా అన్ని వసతులతో ఆదర్శవంతమైన కాలనీని ఏర్పాటు చేసి ఇండ్ల నిర్మాణం చేపడతామని ముంపు గ్రామాల ప్రజలు గమనించి ప్రభుత్వానికి జిల్లా యంత్రాంగానికి సహకరించి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లు ముంపు గ్రామాల ప్రజలకు హామీ ఇచ్చారు. మంగళవారం అచ్చంపేట మండల పరిధిలోని మర్లపాడు తండా గ్రామాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో గ్రామ సభ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నక్కల గండి ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న గ్రామాల ప్రజలు రానున్న కొన్ని నెలల్లోనే ముంపు గ్రామాలకు ప్రాజెక్టు నీటితో ముంపు గురయ్యే ప్రమాదం ఉందని, ముంపు గ్రామాల ప్రజలు గమనించి ప్రభుత్వం అందిస్తున్న పరిహారాన్ని స్వీకరించి, తదనుగుణంగా ముందుకు రావాలని, ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక శాసనసభ్యులతో పాటు జిల్లా యంత్రాంగం కూడా ప్రభుత్వంతో మాట్లాడి అందుకు అవసరమైన ముంపు గ్రామాల ప్రజలకు ప్రభుత్వపరంగా అన్ని విధాల చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హామీ ఇచ్చారు.అచ్చంపేట మండల పరిధిలోని హాజీపూర్ గ్రామం, మన్నే వారి పల్లి లేదా సిద్ధాపూర్ గ్రామాలలోని ఇప్పటికే గుర్తించిన ప్రభుత్వ స్థలంలో ఆర్ అండ్ ఆర్ కాలనీలో అన్ని మౌలిక వసతులు ముఖ్యంగా రోడ్లు, అండర్ డ్రైనేజీ వ్యవస్థ, గ్రామస్థాయి ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో, అంగన్వాడి నిర్మాణాలతోపాటు అన్ని వసతుల కల్పనకు జిల్లా యంత్రాంగం, స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి అందుకు అవసరమైన ముంపు గ్రామాల ప్రజల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ముంపు గ్రామాల ప్రజలు కూడా ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి పూర్తిగా సహకరించాలని కలెక్టర్ గ్రామాల ప్రజలకు గ్రామ సభ ద్వారా విజ్ఞప్తి చేశారు.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఈ ప్రాంతం ప్రజలకు నష్టం వాటిల్లే ప్రసక్తే ఉండదని, ముంపు గ్రామాల ప్రజలు ధైర్యంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు.నక్కల గండి ప్రాజెక్టు 2026 నాటికి ప్రస్తుతం మనం గ్రామ సభ నిర్వహిస్తున్న గ్రామంలో పూర్తిగా ముంపుకు గురై, ప్రాజెక్టు నీరు ఉంటుందని, ఈ విషయాన్ని ముంపు గ్రామాల ప్రజలు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలవాలని ఉద్దేశంతోనే నేడు ముంపు గ్రామాల ప్రజలతో బహిరంగ గ్రామసభను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముంపుకు గురవుతున్న గ్రామాల ప్రజలకు పూర్తిస్థాయిలో రాష్ట్రప్రభుత్వం అండగా ఉంటుందని, ఏ ఒక్కరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.రాజకీయాలకు అతీతంగా ముంపుకు గురవుతున్న ప్రతి ఒక్కరికి ఆదుకోవాలనే సంకల్పంతోనే తాను రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ రిజర్వాయర్లో చేపల వేట కు, టూరిజం లో భాగంగా జరిగే అభివృద్ధిలో తమకు ప్రాధాన్యత ఇవ్వాలని గజానికి 3000 చొప్పున పరిహారం అందించాలని, మైదాన ప్రాంతానికి వెళ్ళితే తమ ఏజెన్సీ హక్కుల కోల్పోతామని, కావున ఏజెన్సీ హక్కులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ప్రభుత్వానికి తెలియజేసి సానుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మాధవి,డి.ఎస్.పి,తహసిల్దార్ చంద్రశేఖర్,మాజీ జడ్పీటీసీ మంత్రియా నాయక్ గ్రామ మాజీ సర్పంచ్ భాస్కర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం కు మన స్వాగతం పలికిన తాటిగూడెం గ్రామ ప్రజలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామంలో 20 లక్షల అంచనాతో నూతనంగా నిర్మించిన తాటిగూడెం గ్రామపంచాయితీ కార్యాలయాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం గ్రామపంచాయితీ కార్యాలయానికి స్థలాన్ని డొనేట్ చేసిన కొమరం వెంకటమ్మ,కొమరం సత్యవతి,కొమరం విజయ ని శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు విద్య,వైద్యం, రెవెన్యూ,ఇరిగేషన్,ఎలక్ట్రికల్,ఫారెస్ట్, వ్యవసాయ శాఖ, అంగన్వాడి ఇలా అనేక ప్రభుత్వ శాఖ అధికారులతో గ్రామస్తుల సమక్షంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పలు సమస్యలపై చర్చించి గ్రామస్తుల సమక్షంలోనే వాటిని పరిష్కరించారు ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిందని గ్రామంలో మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుందని తెలియజేశారు నన్ను ఎన్నికలలో ఆశీర్వదించి గెలిపించిన నా ప్రజలకు ఎటువంటి సమస్య రాకుండా కృషి చేస్తానని తెలియజేశారు ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తానని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు,కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇక్బాల్ హుస్సేన్,తాజా మాజీ ఎంపీటీసీలు,సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ని వెంటనే బర్త్ రఫ్ చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధివేలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాలు మన రాజ్యాంగన్ని ప్రశంశిస్తుంటే అమిత్ షా రాజ్యాంగ నిర్మాతను అవమానించడం చాలా అమానుషం అమిత్ షా వెంటనే భర్తరాఫ్ చేయాలనీ పెద్ద ఎత్తున నిరసన తెలిపారు ఈ సందర్భంగా మీడియా ఉద్దేశించి మాట్లాడుతూ మొదటి నుంచి బీజేపీ ప్రభుత్వం మత తాత్వాన్ని ప్రేరేపిస్తూ కాంగ్రెస్ పార్టీ పై విషం చిమ్ముతుంది గతంలో కాంగ్రెస్ సోనియా గాంధీ కుటుంబంపై అనూచిత వాక్యలు చేసి తీరు పార్లమెంట్ సాక్షిగా అంబెడ్కర్ పై అమిత్ షా మాట్లాడిన తిరుపై ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం స్పందించక పోవడం చాలా దురదృష్ట కరమని అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర మంత్రి మండలి నుంచి తొలగించాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చెప్పాడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు జుర్రు సంపత్, మండల యూత్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, అక్కల శంకర్, కనుకం రాజయ్య. ఎస్సీ సేల్ మండల అధ్యక్షుడు జోడుముంతల సంపత్, దండ చంద్ర రెడ్డి, అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, మాజీ సర్పంచ్ రాజమల్లయ్య, అమర్సింగ్, మాజీ వార్డు మెంబర్లు ఎర్రోళ్ల మల్లయ్య, జుర్రు మల్లేష్, గుండు శంకర్,గుండు సాంబరాజు, లింగయ్య, ప్రధాన కార్యదర్శి జెట్టి అరవింద్,గొల్లకృష్ణం పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కనుపర్తి సంపత్, శ్రీపతి రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# థర్మో కేబుల్ కంపెనీలో నూతన వేతన ఒప్పందం

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 24 ( ప్రజా గొంతుక )



జీడిమెట్ల పారిశ్రామికవాడలో థర్మో కేబుల్ కంపెనీలో నూతనంగా వేతన ఒప్పందము చేసుకోవడం జరిగింది ఈ వేతన ఒప్పందము డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్యాంసుందర్ రాజు సమక్షంలో వేతన ఒప్పందము అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. మూడు సంవత్సరాల కాలానికి గాను పది వేల రూపాయలు,ముగ్గురిని కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయడం జరిగింది.వీటితో పాటు ప్రతి సంవత్సరానికి రెండు జతల డ్రస్సులు రెండు జతలు బూట్లు టూర్ అలవెన్స్ ఫ్యామిలీ మెంబర్ కు సంవత్సరానికి రెండు లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ తో పాటు ఒక నెల జీతం బోనస్ షిఫ్ట్ అలవెన్స్ వీడియో పాయింటు ఇస్తామని కంపెనీ యాజమాన్యం అగ్రిమెంట్ ద్వారా లిఖితపూర్వక హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా థర్మో కేబుల్ యూనియన్ అధ్యక్షులు చింతల నాగరాజు.... మాట్లాడుతూ థర్మో కేబుల్ అన్ని యూనిట్లలో కంటే టాప్ అగ్రిమెంట్ అని నాగరాజు అన్నారు.అగ్రిమెంటు మంచిగా అయినందున థర్మో కేబుల్ యాజమాన్యాన్ని యూనియన్ అధ్యక్షులు నాగరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రమేష్ వర్మ, హెచ్ఆర్ అడ్మిన్ మనోహర్ హెగ్డే, విప్పి ఆపరేషన్ మనోజ్ అగర్వాల్, వైస్ ప్రెసిడెంట్ ఫిలిప్స్ జనరల్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలు మచన్ ఖాన్, భాస్కర్ రెడ్డి, సిహెచ్ సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు పీకే మాలిక్ దాస్, ట్రెజరర్ మూర్తి లు ఉన్నారు.ఈ కార్యక్రమము ఆర్టీసీ ఎక్స్ రోడ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్యాంసుందర్ రాజు డీసీఎల్ సమక్షంలో జరిగింది.

# జాతిపిత అందరివారు

ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



మంచి సమాజ స్థాపనకు నడుం బిగించాలి గాంధీ పార్క్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తా నాగర్ కర్నూల్ లో శాంతియుత మార్గంలో దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ ఏ ఒక్కరి వారు కాదని ఆయన అందరి వారని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం మాజీ విద్యాశాఖ అధికారి డాక్టర్ శివార్చక విజయ కుమార్ చేపట్టిన బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర జిల్లా కేంద్రానికి చేరుకుంది.ఈ సందర్భంగా కొల్లాపూర్ చౌరస్తాలో పలు వాసవి సంఘాలు విశ్రాంత ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు అనంతరం పాదయాత్ర బాబు జగ్జీవన్ రావు భవనానికి చేరుకున్నారు. అక్కడ వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన అనంతరం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి రోజున అలంపూర్లో పాదయాత్రను ప్రారంభించడం జరిగిందని మహాత్మా గాంధీ ఆశయాలను సిద్ధాంతాలను వివరిస్తూ 84 రోజులుగా పాదయాత్ర చేపట్టడం జరిగిందని వంద రోజులలో 1000 కిలోమీటర్లు ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం మద్యం మత్తుమందు వాడకాలను వ్యతిరేకించు యువత సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరుగుతుందని తెలిపారు. మహాత్మా గాంధీ జీవితాన్ని అధ్యయనం చేయాలని శాంతియుత పోరాటాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆయన వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం మహాత్మా గాంధీ తీసుకురాకపోతే నేడు మనకు హక్కులు బాధ్యతలు ఉండేవి కావని ఆయన జీవితాన్ని త్యాగం చేసి స్వాతంత్రం తీసుకురావడం జరిగిందని తెలిపారు. యువత మత్తుకు బానిస కాకుండా సమాజాన్ని మార్చేందుకు మార్పు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని భవిష్యత్తులో చిన్నారులను కాపాడుకునేందుకు తల్లిదండ్రులుగా బాధ్యతలు తీసుకోవాలన్నారు. గాంధీ పార్క్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని అనేక సేవ కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్న వాసవి సంఘాలు ఒక కార్యాచరణను రూపొందించి సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో ఏ విధంగా గాంధీ పార్క్ ను అభివృద్ధి చేయాలో తన ముందుకు వస్తే వాటిని పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాంధీయవాది విశ్రాంత ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ నాగసూరి వేణుగోపాల్, సర్వోదయ జాతీయ నాయకులు సర్వోదయ, ప్రసాద్, తెలంగాణ గాంధీ స్మారక నిధి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారావు స్వామినాథన్, తెలంగాణ గాంధీ మారక నిధి రాష్ట్ర అధ్యక్షులు భూదానం సుబ్బారావు,మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు,విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి శ్రీధర్,నాయకులు పాండు వార్డెన్, చెన్నయ్య, వాసవి క్లబ్ అంతర్జాతీయ నాయకులు హకీం,రాజేష్,108 ఏ గవర్నర్ మిడిదొడ్డి రాధాకృష్ణ,కిరాణం అసోసియేషన్ అధ్యక్షులు కొండూరు కిరణ,జ్ఞాన వికాస భారతి, క్లాస్మేట్ క్లబ్ తో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు గాంధీయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 24 నర్సంపేట




తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారిని ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

ప్రజాగొంతుక న్యూస్ రాయికల్ డిసెంబర్ 24



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో మంగళవారం గొల్లపెల్లి నర్సయ్య 56 సం, రైతు రోజూలాగే పొలం పనులకు వెళ్లి పొలం గట్టుపై ఉన్న చెట్టుపై వ్యవసాయ పంపుసెట్ కు వెళ్ళే పోల్ నుండి వచ్చే సర్వీస్ వైర్ వెళ్తుండగా ఎక్కువ రోజులు కావడం తో సర్వీస్ వైర్ చుట్టూ చెట్టు కాండం పెరగడంతో దానిని తీయడానికి గడ్డపారతో ప్రయత్నించగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించినాడని మృతుని భార్య గొల్లపెల్లి లింగు పిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది అని రాయికల్ ఎస్ఐ తెలియజేయడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ స్నేహభావంతో క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు



ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

మంగళవారం 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి లో నిర్వహించిన క్రిస్టమస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం కేక్ కట్ చేసి,క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్నేహభావంతో క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకోవాలన్నారు.క్రిస్మస్ వేడుకలను తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు.




## పారా మెడికల్ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేయండి - కలెక్టర్ కు వినతి పత్రం సమర్పిస్తున్న ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి

వరంగల్ జిల్లాలోని నర్సంపేటలో ఉన్న మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేస్తున్న పారా మెడికల్ పోస్టులను దొడ్డి దారిన కాకుండా పారదర్శకంగా భర్తీ చేయాలని ఈ రోజు కలెక్టర్ సత్య శారద దేవి ని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఇంతకు ముందు ఒక ఏజెన్సీ కి అప్పచెప్పి ఇప్పుడు మరో ఏజెన్సీ కి కాంట్రాక్ట్ ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటో సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ప్రశ్నించారు.ఇప్పటికయినా ప్రజా ప్రతినిధుల జోక్యం లేకుండా పారదర్శకంగా పోస్టులను భర్తీ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చిన వారిలో డీ ఎస్ పి నాయకులు దామెర అరుణ్,గాదె పూర్ణ చందర్,రొడ్డ మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 24



రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ మానవాళికి కరుణ శాంతి ప్రేమ దయాగుణం బోధిస్తుంది ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రైస్తవులు ఏసుప్రభు చూపిన మార్గంలో ప్రయనిస్తూ,ప్రపంచ శాంతి కోసం ప్రార్థించటం గొప్ప విషయం క్రిస్టియన్ సోదర సోదరిమనులు జరుపుకునే పవిత్రమైన పండుగ ప్రభువు యేసు పుట్టిన ఈ పవిత్రమైన రోజును మీ జీవితంలో కొత్త వెలుగులు నిండాలని, మీ దారిని ఆ ప్రభువు ఆశీర్వాదాలతో మలచాలని ప్రార్థిస్తూ..... అలాగే యేసు ప్రభు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేశారు

## ఎస్ఐ ని సన్మానించిన మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్



ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట డిసెంబర్ 24

హనుమకొండ జిల్లా శాయంపేట మండల ఎస్సైగా జక్కుల పరమేష్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు మంగళవారం మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎం సి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదు నాగరాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చింతల రవిపాల్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

ఏడుపాయాలలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఇలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ముఖ్యమంత్రి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12:40 గంటలవరకు మెదక్ పర్యటన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రైస్తవ సోదర,సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

తెలంగాణ బిజెపి రాష్ట్రమహిళ కన్వీనర్- బానోత్ జ్యోతి నాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ (ఎర్రగడ్డ) డిసెంబర్: 24



క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని తెలంగాణ క్రైస్తవ సోదర, సోదరీమణులకు తెలంగాణ బిజెపి రాష్ట్ర మహిళ కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ అంటే ఏసు ప్రభువును జ్ఞాపకం చేసుకునే సమయం. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ,సహనం, కరుణ,దయ మరియు పూర్వక అనుబంధాలను మేలుకొలుపుతూ ఏసు బోధనలను ఆదరించే సందర్భం. ధర్మం మరియు విశ్వాసపూరితమైన గమనానికి ఏసుక్రీస్తు జీవనం మనందరికీ ప్రేరణనిస్తుంది. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర,సోదరీమణులలో శాంతి, సామరస్యం విరజిల్లాలని ప్రార్థిస్తున్నాను. క్రైస్తవులంతా భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని క్రైస్తవ సోదర,సోదరీమణులను ఆకాంక్షిస్తున్నాను అని బానోత్ జ్యోతి నాయక్ కోరుకున్నారు



## వర్ధన్నపేట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కేంద్రంలో ప్రజా సంఘం నాయకుడు జనగాం చంద్రమౌళి ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తన కుమారుడు అఖిల్ నిర్వహించిన నూతనంగా క్రిస్మస్ రండి చూద్దాము లోకమున్నకు వెలుగొచ్చే అనే సాంగ్ విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దపాక రవీందర్ జన్ను రాములు తెలంగాణ అంబేద్కర్ సంఘం జన్ను నరసయ్య,జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్,మచ్చ రాజు,టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు మరుపట్ల అంజయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య,తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల మహేష్,కన్వీనర్జంగిలి భాస్కర్,సంకినేని సుధాకర్,తుళ్ళ అనిల్,బంక మాణిక్యరావు,మొరెల్లి మోహన్,రమేష్ రాజు ఎల్లయ్యతదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదర,సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

ఎమ్ యన్ ఆర్ (టైం స్కూల్): ఫౌండేషన్ చైర్మన్- మందా నరేందర్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జునసాగర్ నియోజకవర్గం: డిసెంబర్: 24




క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నాగార్జునసాగర్ నియోజకవర్గ క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఎం ఎన్ ఆర్ ఫౌండేషన్ (టైం స్కూల్) చైర్మన్ మంద నరేందర్ రెడ్డి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ అంటే ఏసు ప్రభువును జ్ఞాపకం చేసుకునే సమయం. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ,సహనం, కరుణ,దయ మరియు పూర్వక అనుబంధాలను మేలుకొలుపుతూ ఏసు బోధనలను ఆదరించే సందర్భం. ధర్మం మరియు విశ్వాసపూరితమైన గమనానికి ఏసుక్రీస్తు జీవనం మనందరికీ ప్రేరణనిస్తుంది. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర,సోదరీమణులలో శాంతి, సామరస్యం విరజిల్లాలని ప్రార్థిస్తున్నాను. క్రైస్తవులంతా భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని క్రైస్తవ సోదర,సోదరీమణులను ఆకాంక్షిస్తున్నాను అని ఎమ్ యన్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మంద నరేందర్ రెడ్డి కోరుకున్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి సత్తా చాటాలి



/ వర్కాల వెంకటేశం గౌడ్ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ హాజరై వారు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులను వార్డ్ మెంబర్లను అదేవిధంగా ఎంపీటీసీలను జడ్పిటిసి లను తెలుగుదేశం పార్టీ నాయకులను గెలిపించుకోవాలని వారు కోరారు.ఇప్పటి నుంచి గ్రామాలలో గతంలో తెలుగుదేశం పార్టీ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని వారు సూచించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యకర్తలకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిన్న కొండూరు గ్రామ శాఖ అధ్యక్షులు తిగుళ్ల ఐలయ్య మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ మరియు సీనియర్ నాయకులు బండ్ల సత్తయ్య నానంచర్ల పెంటయ్య తిగుళ్ల చంద్రయ్య పాప గాళ్ళ బుచ్చయ్య ఈసం యాదయ్య కోతుల గణేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలి ప్రధాన కార్యదర్శి ఏల్పుల ధర్మరాజు




ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు కనీస వేతనాలు పెంపు,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ఇతర సమస్యలు పరిష్కరించడం కోసం హనుమకొండలోని బాలసముద్రంలో గల ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో మంగళవారం రోజున వేల్పుల సారంగపాణి అధ్యక్షతన వహించారు.తెలంగాణ రాష్ట్ర స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయుసి,అనుబంధం)హనుమకొండ జిల్లా సమితి అత్యవసర కార్యవర్గ సమావేశం జరిగినది.సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్,అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి వేల్పుల సారంగపాణి,ఏల్పుల ధర్మరాజు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పనిచేస్తున్న పారిశుధ్య,ఔట్ సోర్సింగ్ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు అని వీరికి కనీస వేతనం నెలకు 26వేల రూపాయల అమలు చేయాలనీ వేతనం నేరుగా రాష్ట్ర ప్రభుత్వం వీరి ఖాతాల్లో జమ చేయాలనీ, ప్రమాద భీమా 5 లక్షలు,మరణ మట్టి ఖర్చులు 30 వేల రూపాయలు,మరణించిన (లేదా) ఉద్యోగ విరమణ పొందిన వారి కుటుంబానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా 30 రోజుల్లో పని కల్పించాలి,అదేవిధంగా మున్సిపల్ డ్రైవర్లు స్వచ్ఛభారత్ ఆటోల కార్మికుల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని అనేకసార్లు కమిషనర్ దృష్టికి కార్మిక సమస్యలు తీసుకపోయినప్పటికీ ఈరోజు కూడా సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నారని ఉద్యోగంలో పనిచేస్తూ అనారోగ్యంతో గురై మరణించిన కార్మికుల కుటుంబాల సభ్యులకు వెంటనే ఉద్యోగం కల్పించాలని ప్రైవేట్ జవాన్లను పారిశుద్ధ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి బొక్క ఏలియా,యాదమ్మ,కోశాధికారి ఏ.ఎల్లస్వామి,ఉపాధ్యక్షులు ఎస్కే షమీం,కార్యదర్శి నాగుల శ్రీకాంత్,మున్నంగి రఘు,కుమార్,రాజేందర్,కే.లక్ష్మి ,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో హరిహర నామామృత లిఖిత యజ్ఞం



సిద్దిపేట డిసెంబర్ 24 ( ప్రజా గొంతుక )

శృంగేరి పీఠం వారు తలపెట్టిన "హరిహర నామామృతం" కోట్లాది లిఖిత మహాయజ్ఞం దేశమంతా చేపట్టిన కార్యక్రమం మంగళవారం సిద్దిపేట పట్టణంలోని ప్రసన్నాంజనేయ దేవాలయంలో శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఆధ్వర్యంలో వందలాది భక్తులు పాల్గొని 108 రామ, శివ లిఖిత నామాలు లిఖించి అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలనుండి నిర్వీరామంగా చేస్తున్న ఆధ్యాత్మిక సేవను గుర్తించి ఈ అవకాశం ఇచ్చిందన్నారు. శాశ్వతమైనది భగన్నామం ఒకటే అన్నారు. గ్రామ గ్రామాన ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. రామకోటి సంస్థ నుండి కోట్లాది లిఖిత సంఖ్యను శృంగేరి పీఠానికి అందజేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.ఈ కార్యక్రమంలో పాల్గొనడం మా అదృష్టం అన్నారు. రామకోటి రామరాజు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరుతు జ్ఞాపికను అందజేసి రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం శ్రీరామకోటి భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు శ్రీనివాసాచారి, చంద్రమౌళి, అర్చకులు వెంకటరమణ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ నియోజకవర్గ సోదర,సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

బుసిరెడ్డి పాండురంగారెడ్డిప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జునసాగర్ నియోజకవర్గం: డిసెంబర్: 24

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నాగార్జునసాగర్ నియోజకవర్గ క్రైస్తవ సోదర, సోదరీమణులకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ అంటే ఏసు ప్రభువును జ్ఞాపకం చేసుకునే సమయం. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ,సహనం, కరుణ,దయ మరియు పూర్వక అనుబంధాలను మేలుకొలుపుతూ ఏసు బోధనలను ఆదరించే సందర్భం. ధర్మం మరియు విశ్వాసపూరితమైన గమనానికి ఏసుక్రీస్తు జీవనం మనందరికీ ప్రేరణనిస్తుంది. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర,సోదరీమణులలో శాంతి, సామరస్యం విరజిల్లాలని ప్రార్థిస్తున్నాను. క్రైస్తవులంతా భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని క్రైస్తవ సోదర,సోదరీమణులను ఆకాంక్షిస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తెలిపారు.



# గోమాత సంరక్షణ కోసం గో మహా పాదయాత్ర

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



బాలకృష్ణ గురు స్వామి రిధి గోమాతతో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గో మహా పాదయాత్ర చేస్తున్నారని చౌటుప్పల్ మండల కేంద్రలోని అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి మరియు వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళీ గురుస్వాములు తెలియజేశారు. వారు మాట్లాడుతూ తేదీ 25.12.2024 బుధవారం రోజున ఉదయం 10 గంటలకు శ్రీ బాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో గో మహాపాదయాత్ర బృందం చౌటుప్పల పురపాలక ప్రాంతంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయమునకు చేరుకుంటుందని .ఈ గో మహాపాదయాత్రను చౌటుప్పల ప్రాంత అయ్యప్ప భక్తులు విద్యార్థులు మహిళా భక్తులు అందరూ కూడా కలిసి గో మహాపాదయాత్రకి స్వాగతం పలుకుదామని అన్నారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులందరూ కూడా పాల్గొని గోమాత యొక్క విశిష్టతను తెలుసుకోవడానికి ప్రయత్నం చేద్దాం.బాలకృష్ణ గురుస్వామి రిధి అనే గోమాతను వెంట తీసుకొని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 6900 కిలోమీటర్లు మహా పాదయాత్ర చేస్తూ వివిధ రాష్ట్రాలలో దాటుతూ గత మూడు రోజుల క్రితం హైదరాబాద చేరుకోవడం జరిగింది.భాగ్యలక్ష్మి దేవాలయంలో గోమాతకు మరియు తాను ఇరుముడి కట్టుకొని శబరి మలకు బయలుదేరినారు.దీంట్లో భాగంగా చౌటుప్పల్ మీదుగా పాదయాత్ర చేస్తున్నారు.గోమాత యొక్క విశిష్టతను తెలుపుతూ గోమాతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ ప్రాణిగా గోమాతను ప్రకటించాలని ఒక మహత్తర కార్యాన్ని మానవాళి ఉనికి కోసం గోమాతను కాపాడుట కోసం బాలకృష్ణ గురుస్వామి గో మహా పాదయాత్రను చేపట్టారు.కాబట్టి ఈ మహా పాద యాత్రకు చౌటుప్పల్ పట్టణ మండల హిందు బంధువులము అందరం స్వాగతం పలుకుదాం ఈ పాదయాత్రను జయప్రదం చేద్దామని అన్నారు.

# రైస్ మిల్ డ్రైవర్ల వేతన అలవెన్స్ పెంచడంలో మిల్లర్స్ అసోసియేషన్ నిర్లక్ష్యం వహించటం అన్యాయం

టి ఎన్ యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ప్రజా గొంతుక న్యూస్/హుజూర్నగర్



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు రైస్ మిల్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం (మంగళవారం రైస్ మిల్లులు పూర్తిగా బంద్ 24 గంటలు సెలవు సందర్భంగా) నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టి ఎన్ యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి పాల్గొని మాట్లాడుతూ రైస్ మిల్ యాజమాన్యానికి డ్రైవర్ల కు మధ్య ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి జరిగే అగ్రిమెంట్ అక్టోబర్31నాటికి పూర్తి అయినందున గతంలో రెండు సార్లు నోటీసులు ఇచ్చినా మిల్లర్స్ యాజమాన్యం స్పందించకపోవడం అన్యాయమని అన్నారు.రైస్ మిల్ డ్రైవర్ల వేతన అలవెన్స్ పెంచడంలో మిల్లర్స్ అసోసియేషన్ నిర్లక్ష్యం వహించటం తో కార్మికులు సమ్మె నోటీస్ ఇవ్వాలని ఏకగ్రీవంగా జనరల్ బాడీ సమావేశం తీర్మానం చేయడం జరిగిందన్నారు తక్షణమే కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మిల్లర్ల ని కోరినారు హుజూర్ నగర్ లో గత పాతిక సంవత్సరాల నుండి వామపక్ష ఉద్యమాలు ఎన్నోసార్లు అర్హులైన కార్మికులకి ఇండ్లు ఇవ్వాలని ఆందోళన చేసిన ఉద్యమంలో గత10 సంవత్సరాలు సుమారు రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇళ్లని నిర్మించినారని అందులో అర్హులైన వారికి ఇండ్లు ఇవ్వాలని అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని పార్టీలకతీతంగా అర్హులైన వారికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా కార్మికులు కోరారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు టి ఎన్ టి యు సి గుండె పోయిన ఎంకన్న కంకణాల రామయ్య చొప్పెర కోటయ్య డిప్ల వెంకన్న శ్రీను బ్రహ్మం రాజు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన గోపగోని లక్ష్మణ్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో భవాని యూత్ ఆధ్వర్యంలో భవాని యూత్ గౌరవాధ్యక్షులు, సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోపగొని లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గత పదిహేను సంవత్సరాలుగా భవానీ యూత్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలను, కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఎక్కడ చేయనటువంటి విధంగా దుర్గామాత ఉత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే విధంగా కబడ్డీ టోర్నమెంట్ లను నిర్వహిస్తూన్నమని అన్నారు. కావున భవాని యూత్ కు 200 గజాల స్థలాన్ని కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్ లు ఎండి బాబా షరిప్, సందగాళ్ల విజయ సతీష్ గౌడ్, కాంశెట్టి శైలజ భాస్కర్ గుప్తా, కొయ్యాడ సైదులు గౌడ్, బండమీది మల్లేశం, పోలోజు శ్రీధర్ బాబు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, పోలోజు వనజ అనిల్ చారి, అంతటి విజయలక్ష్మి బాలరాజు గౌడ్, బత్తుల రాజ్యలక్ష్మి, భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు వరగంటి రాజేందర్ గౌడ్, కన్వీనర్ బొబ్బిలి సుభాష్ కుమార్, అధ్యక్షులు వరగంటి మహేందర్ గౌడ్,?? ఉపాధ్యక్షులు మారపాక శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి"

– జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్ ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ మరియు ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో ఈనెల 15 నుంచి జనవరి 15 వరకు దేశవ్యాప్తంగా గ్రామ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ జన సురక్షా భీమా పథకాలైన "ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన" మరియు "ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన " నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు మండల పరిధిలోని మూటపల్లి గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా బ్యాంక్ లో లేదా పోస్టాఫీసు లో ఖాతా కలిగి ఉండి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సు మధ్య కలిగిన వారందరూ ఈ పథకాలకు అర్హులని చెప్పారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజులకు ఎవరూ స్పందించవద్దని, ఒకవేళ సైబర్ మోసాల వల్ల డబ్బులు కోల్పోయినట్లు ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని కోరారు. రాయికల్ యూబీఐ మేనేజర్ నరేష్ మాట్లాడుతూ సహజ మరణం మరియు ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీ కి కేంద్ర ప్రభుత్వం నమోదు చేయించుకోబడిన బ్యాంక్ ఖాతాలో రెండు లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అవయవం కోల్పోయిన సందర్భం ఉన్నట్లయితే ఒక లక్ష రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని అవగాహన కల్పించి గ్రామంలోని అర్హులైన వారందరికీ నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవదాస్, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు నాగేంద్ర ప్రసాద్, నవీన్, విఓఏ రమ, బిసి పాయింట్ నిర్వాహకులు దివ్య, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గురా కుటుంబానికి నిత్యావసర సరుకుల సహాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: హాలియా: డిసెంబర్:24




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం హాలియా రెడ్డి కాలనీ కి చెందిన బహుదూర్ ఇరవై సంవత్సరాల నుండి రాత్రి పూట గురా? గా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ ఉన్నాడుదురదృష్టవశాత్తు కొన్ని నెలల ముందు యాక్సిడెంట్ వల్ల చనిపోవడంతో బహుదూర్ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు అని అమీర్అలీ ఫౌండేషన్ దృష్టికి రావడంతో అమీర్అలి స్పందించి తన సోషల్ మీడియా మిత్రులు మరియు శ్రేయోభిలధనవంతుధకారంతో 50 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న మైనారిటీ నాయకులు అన్వరుద్దిన్ మాట్లాడుతూ బహుదూర్ కుటుంబానికి తనవంతుగా చేయూతనిచ్చి సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన అమీర్అలీ ఫౌండేషన్ కి నా హృదయపూర్వక అభినందనలు మానవసేవే మాధవసేవ అనే సూక్తి మరువకుండా సాటి మనిషికి సహాయం చేయడంలో ఉండే ఆత్మ సంతృప్తి వెలకట్టలేనిది అన్నారు జి యం కే టైలర్స్ గడ్డం రమణయ్య మాట్లాడుతూ అమీర్అలీ ఫౌండేషన్ చేసే ప్రతి సేవకార్యక్రమం నేటి యువతకి మార్గదర్శకంగా ఉండటం అభినందనీయం హౌస్ పెయింటర్ గా తన పని తాను చేసుకుంటూ పదిమందికి తన చేతనైన సహాయం అందించాలనే సంకల్పం తో అమీర్అలీ ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆనారోగ్య సమస్యలతో భాదపడే నిస్సహాయులకు వృద్ధులకు అన్నదానం చేయడం చలికాలంలో వృద్ధులకు దుప్పట్లు బోజనం అందివ్వటం అభినందనీయం అన్నారు ఉపాధ్యాయులు ఏడుకొండలు మాట్లాడుతూ శ్రమ మన ఆయుధం సేవ మన లక్ష్యం అనే నినాదం తో అమీర్అలీ ఫౌండేషన్ బహుదూర్ కుటుంబానికి చిరు సహాయం గా బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం జరిగింది ఇకనుంచి అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ప్రతి సేవ కార్యక్రమానికి మన వంతు సహకారం అందించి ఇలాంటి నిరుపేద కుటుంబాలకి సాయం అందిద్దామని కోరారు క్రీష్టారెడ్డి మాట్లాడుతూ సేవ చేయడం అందరికి కుదరదుడబ్బులు ఉంటే సరిపోదు సాటిమనిషి కష్టం లో ఉన్నాడంటే చలించే హృదయం ఉండాలని అమీర్అలీ గత పది సంవత్సరాలుగా తన ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నాసాయం చేయ్యాలనే దృడ సంకల్పం తో తన సోషల్ మీడియా మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో సేవరంగంలో ముందుండే అమీర్అలీ దాతృత్వం గొప్పదని అన్నారు ఈ కార్యక్రమంలో అమీర్అలీ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బహుదూర్ కుటుంబానికి వివిధ స్వచ్ఛంద సంస్థల తరుపున మరియు మానవత్వం తో ప్రతి ఒక్కరు తమకు తోచిన సహాయం అందించేందుకు ముందుకు రావలని నా విన్నపం ఈ కార్యక్రమం లో గౌస్ బాబ ఖాజ మైనోద్దిన్ మస్తాన్ సోహెల్ పాల్గొన్నారు

## జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 27 28 పంచాయతీ కార్మికుల సమ్మె

ప్రజా గొంతుక డిసెంబర్ 24 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జే ఏ సి ఆధ్వర్యంలో ఈనెల 27 28 నా జరగబోయే పంచాయతీ కార్మికుల సమ్మెకు పర్మిషన్ ఇవ్వాలని ములకలపల్లి మండలం లో ఎంపీడీవో జీ రేవతి కి మరియు ములకలపల్లి పంచాయతీ సెక్రెటరీ కి సమ్మె నోటీస్ ను అందజేసిన జేఏసీ మండల నాయకులు.ఈ సందర్భంగ జేఏసీ మండల నాయకులు సిక్కుల శ్రీనివాసరావు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.గ్రామపంచాయతీ కార్మికులకి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,మల్టీపర్పస్ వర్క్ విధానం రద్దు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కలిగించాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ ఉద్యోగాలు కల్పించాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈనెల 27 28 నా జరగబోయే పంచాయతీ కార్మికుల సమ్మెకు పర్మిషన్ కావాలనీ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ సమ్మెకు రెండు రోజులు పంచాయతీ కార్మికులు విధులను బహిష్కరిస్తున్నారని వారు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి ఐ టి యు మండల ప్రెసిడెంట్ సిక్కుల శ్రీనివాసరావు కార్యదర్శి గంటా శ్రీనివాసరావు వర్క రుక్మధురరావు మేకల రమేష్ ఎం రాజు కొక్కెర గద్ద సతీష్ కే కృష్ణ జి ప్రసాద్ కే నాగరాజ్ పి వెంకటేశ్వరరావు తదితర గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్

ప్రతి మానవుడు శాంతి కరుణతో ఉండాలని చాటి చెప్పిన ఏసుప్రభు సందేశాలు సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట జిల్లా ప్రతినిధి:




ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని ప్రజలంతా శాంతి సామరస్యాలతో ఎదుటివారిపై జాలి కరుణ చూపాలని ఏసుక్రీస్తు చాటి చెప్పాడని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 35వ వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని స్థానిక సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో భారీ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని కుమారుడిగా ఏసుప్రభువు జన్మించి ప్రజలను పాపాల నుంచి కాపాడి సిలువతో మరణం పొంది మరల ప్రజల కోసం జన్మించాడన్నారు. ఏసుక్రీస్తు కృపతో అందరికీ మంచి జరగాలని ప్రజలంతా శాంతి మతసామరస్యంతో ఆనందంగా ఉండాలని కోరారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చర్చిలను క్రైస్తవుల ఆస్తులను రక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. క్రైస్తవులకు చర్చిని ముస్లింలకు ఒక మసీదుని అభివృద్ధి చేయాలని ఆశయంతో తాను ముందుకు పోతున్నానని అందులో భాగంగా సూర్యాపేట సెంటినరీ బాప్టిస్ట్ చర్చిని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తానన్నారు. ఇప్పటికే హిందువులకు పిల్లలమర్రి ఉంద్రుగొండ దేవాలయాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ ప్రభుదాస్ తో మాట్లాడి సమస్యలు తెలుసుకుని త్వరలో బ్రహ్మాండంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎం ప్రభుదాస్, చర్చి కమిటీ అధ్యక్షులు జాన్ సుమిత్ర, మర్రి నెహెమ్యా, నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ కౌన్సిలర్ షఫీ ఉల్ల, జ్యోతి శ్రీవిద్య కరుణాకర్, ఫారూక్, నిమ్మల వెంకన్న, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్ తదితరులు ఉన్నారు.

## క్రైస్తవ సోదరులకు క్రిస్మస్‌పండగశుభాకాంక్షలు

తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పంత%శీ%గి వీరస్వామి గౌడ్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

సోదరులు అందరూ సంతోషంతో క్రిస్మస్ పండుగ నిర్వహించుకోవాలని తెలంగాణ రాష్ట్ర జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ ఆకాంక్షించారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. క్రీస్తు పుట్టిన రోజున క్రైస్తవ సోదరులు అత్యంత ఘనంగా క్రిస్మస్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఏసుక్రీస్తు కు ప్రార్థనలు చేయాలని క్రైస్తవులను కోరారు. శాంతి, సౌభ్రాతృత్వాలకు ప్రతీకగా జరుపుకునే క్రీస్తు జననం పండుగ క్రిస్మస్ అని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. సమాజంలో క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమని ఏసుప్రభు జీవనం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఆయన బోధనల ద్వారా మానవాళి సన్మార్గం వైపు నిస్సహాయువులపై కరుణ, సాటివారిపై ప్రేమ, సహనం, దాతృత్వం , త్యాగం, ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు మహోన్నత సందేశాలన్నారు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుడు ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని కోరుతూ ప్రశాంత వాతావరణంలో పండుగ వేడుకలు జరుపుకోవాలని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## క్రిస్టియన్ మత అభ్యున్నతి కి ప్రభుత్వం తోడ్పడుతుంది..

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:




పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్ మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో స్థానిక నాయకులతో కలిసి పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా క్రిస్టియన్ సోదరులు ఎమ్మెల్యే విజయరమణ రావుకి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని. క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని తెలిపారు. పెద్దపల్లి ప్రాంతంలో ఉన్న చర్చిల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు ప్రత్యేకంగా తీసుకుంటామని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మత పెద్దలు, ఫాస్టర్స్, క్రైస్తవ సోదర సోదరీమణులు, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మరియు పట్టణ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏడాదిలోనే.

750 కోట్ల రూపాయలతో మెదక్ నియోజక వర్గానికి నిధులు....- ముఖ్యమంత్రి హోదాలో ఏడుపాయలకు రావడం ఇదే తొలిసారి- గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజక వర్గాన్నికి తీరని అన్యాయం- మొసలికన్నీరుకార్చి నియోజక వర్గ ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీయే- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్- - ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే మెదక్ నియజక వర్గానికి 750 కోట్ల రూపాయల నిధులు తీసుకురావడం జరిగిందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కోన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి మెదక్ నియోజక వర్గంలోని ఏడుపాయల దుర్గమ్మ దేవాలయాని దర్శించుకోవడం చరిత్రలో మొదటిసారి అని ఆయన గుర్తుచేశారు. గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నియోజక వర్గానికి తీరని అన్యాయం జరిగిందని ఆయన విమర్శించారు. అంతే కాకుండా మెదక్ జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభత్వ పాలనలో నియోజక వర్గ ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదని ఆయ విమర్శించారు. అంతే కాకుండా గత ప్రభుత్వంలో మొసలికన్నీరు కార్చి ఇక్కడి ప్రజలకు తీరని అన్యాయం చేశారని ఆయన గుర్తుచేశారు. పాపన్నపేట మండలంకు 35 కోట్లు మంజూరు...!మెదక్ నియోజక వర్గంలోని పాపన్నపేట మండలంకు డివైడర్ లు మరియు బటర్ ప్లై లైట్స్ తో పాటు ఏడుపాయల్లో రూఫ్ ఏర్పాటుకు ప్రభుత్వం జి.ఓ. నెం. 810, తేది. 24.12.2024 నాడు 35 కోట్ల రూపాయలు పంచాయితీ రాజ్ శాఖ కు నిధులు విడుదల అయ్యాయని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఒక ప్రకటనలో పేర్కోన్నారు.

## అశోకా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో ఏ-హబ్ ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

అశోక గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ తన బిజినెస్ ఇంక్యుబేటర్ అశోక హబ్ (ఏ- హబ్) నీ 27 డిసెంబర్ 2024న హైదరాబాదులోని క్యాంపస్ లో ప్రారంభించబడుతుందని డైరెక్టర్ ఆఫ్ అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్ వై లక్ష్మణ్ కుమార్ తెలియజేశారు. స్టార్టఫ్ లను పెంపొందించడానికి సౌకర్యాలతో కూడిన కొత్త కార్పోరేట్ సదుపాయాన్ని పరిశ్రమలు మరియు వాణిజ్యం మరియు సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఐటిఈ అండ్ సి) విభాగాలకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ జగదీష్ రంజన్ ఐఏఎస్, రమాదేవి లంక డైరెక్టర్ మరియు ఆఫీస్ అండ్ స్పెషల్ డ్యూటీ (ఓ ఎస్ డి) ఐటిఈ అండ్ సి విభాగం మరియు వినుత నాగ రాళ్లపల్లి ముఖ్య వ్యూహాత్మక సలహాదారు మహిళ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ హబ్ (డబ్ల్యూ ఈ - హబ్) తెలంగాణ ప్రభుత్వం అతిథుల సమక్షంలో ప్రారంభించబోతున్నారు. తెలంగాణ స్టార్టఫ్ ఇంక్యుబేటర్లు మరియు యాక్సీలారెటర్ ల నుండి ఇతర ప్రతినిధులతో కొందరు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొంటారు. ఇందులో శ్రీనివాస్ తాలూకా వైస్ ప్రెసిడెంట్ టీ హబ్ మిస్టర్ తాజా అలీ తాజ్, హెడ్ ఎర్లీ ప్రెన్యూర్సిప్ డబ్ల్యూ ఈ హబ్ శ్రీకాంత్ విషు? వజ్జల మేనేజర్ ఐ హబ్ డేటా, ఐఐఐటి హైదరాబాద్, టాటా తేజ, మేనేజర్ జిఎంఆర్ ఇనో°వెక్స్ అండ్ పి అరవింద్ కుమార్, లీడ్-రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (ఆర్ ఐ సి హెచ్) ఏ హబ్ విద్యార్థులకు వ్యాపార యోగ్యమైన ఆలోచనలను అందించడానికి మరియు మెరుగుపరచడానికి పరిశ్రమ నిపుణుల నుండి మార్గదర్శకత్వం ప్రభుత్వ గ్రాంట్లు సీడ్ మనీ మరియు వెంచర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ల ద్వారా నిధులను పొందడానికి వేదికను అందిస్తుంది. కాలేజ్ ఇంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ (ఈ-సెల్) తెలంగాణ ఇన్నోవేషన్ (టిజిఐసి) సహకారంతో ప్రపంచ పారిశ్రామికవేతల దినోత్సవం మరియు ప్రపంచ సృజనాత్మకత మరియు ఆవిష్కరణ దినోత్సవం సందరరేగా ఐడియా బాక్స్ పోటీల వంటి ఈవెంట్ల ద్వారా ఆవిష్కరణలను చురుకుగా ప్రోత్సహించింది. ఈ పోటీలలోని అగ్రశ్రేణి విద్యార్థుల ఆలోచనలు ఏ హబ్ ప్రారంభం సందరరేగా ప్రదర్శించబడతాయి ఒక ప్రముఖ గిరి ఈ ఆలోచనలను మూల్యాంకనం చేస్తుంది మరియు సిఫార్సులను అందజేస్తుంది ఎంచుకున్న ప్రాజెక్టులు ఏ హబ్ యొక్క అధికారిక ఫ్రీ రివ్యూ రేషన్ ప్రోగ్రాంలోకి ప్రవేశించడానికి మార్గం సుగమం చేస్తుందని తెలిపారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

ప్రజా గొంతుక డిసెంబర్ 24 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రదినిధి



ములకలపల్లి మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సెమీ క్రిస్మస్ వేడుకలలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరై మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి పండగనుద్దేశించి ప్రసంగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి,ములకలపల్లి మండల పాస్టర్స్ పీలోషిప్ అధ్యక్షులు ఏలియాజార్,బి ప్రసాద్ మరియు మండల పాస్టర్స్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసు ప్రభువు బోధించిన శాంతి సందేశం మానవాళి మనుగడకు మార్గనిర్దేశం

సూర్యాపేట నియోజకవర్గ క్రైస్తవ, సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు మాజీమంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



సూర్యాపేట నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగని జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మాజీమంత్రి ,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఏసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూత అని దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ శుభ సందర్భంగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ వేడుకలు ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని, ఇంటింటా అనంద కాంతులు వెల్లివిరియాలని వారు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపారని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించాలని కోరారు.

# సీపీఎం మహాసభను విజయవంతం చెయ్యండి.

సీపీఎం జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి.



మెదక్ జిల్లా.శివంపేట మండలం, దొంతి గ్రామంలో సీపీఎం రాష్ట్ర మహాసభల నేపథ్యంలో నాయకులు ఇంటింటికి వెళ్లే వివరాలు సేకరించారు. రాష్ట్ర మహాసభలు మొదటిసారి సంగారెడ్డిలో జరుగుతున్నాయని జిల్లా సీపీఎం అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి తెలిపారు. జనవరి 25 నుండి 28 వరకు రాష్ట్ర మహాసభలు ఉంటాయని జాతీయ నాయకులు, కేరళ ముఖ్యమంత్రి హాజరుకానున్నట్లు తెలిపారు. బహిరంగ సభలకు ప్రజల అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయండి.

జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్ పిలుపు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 24:



మెదక్ జిల్లాకు ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు విచ్చేస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యల్లో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన వివరాలు ఏడుపాయల వన దుర్గామాత ఆలయానికి, మరియు మెదక్ చర్చ్ 100 సంవత్సరాల క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు. సకాలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విచ్చేయాలని కోరుతున్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ బిసి నాయకులు,ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ కోరుతున్నారు.

# ఏడుపాయలలో సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న మెదక్ జిల్లా కలెక్టర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 24:

మెదక్ జిల్లా. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏడుపాయలలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. సీఎం హైదరాబాద్ నుండి హెలికాప్టర్లో వస్తున్నందున ప్రత్యేకంగా హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. అమ్మవారి దర్శనం, శంకుస్థాపన శిలాఫలకాలు, ఇతర ఏర్పాట్లు పరిశీలించారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ మె0చు నాగేష్,ఆర్డీవో రమాదేవి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి



ప్రేమాభావం సేవాతత్పరతను క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినమై క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గ దేశవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులకు ఎంపీ డా.కడియం కావ్య శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అన్నారు క్రిస్మస్ పండుగ వేళ అందరికీ శుభం కలగాలని ఏసు ప్రభును ప్రత్యేకంగా ప్రార్థించారు క్రీస్తు దీవెనలు అందరికీ చేకురాలని క్రైస్తవులు ఏసు ప్రభువు చూపిన మార్గంలో పయ నిస్తూ ప్రపంచ శాంతి కోసం ప్రార్థించటం గొప్ప విషయం అన్నారు. క్రిస్టియన్ సోదర, సోదరీమణులు ఆనందోత్సహాలతో క్రిస్మస్ ను జరుపుకోవాలని కోరారు.

# మాజీ మంత్రి మల్లికార్జున గౌడ్ కు జగదీశ్వర్ గౌడ్ ఘన నివాళులు

శేరిలింగంపల్లి ప్రతినిది డిసెంబర్ 24(ప్రజాగొంతుక) :



మాజీ ఉమ్మడి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు డాక్టర్.మల్లికార్జున గౌడ్ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నివాళులు అర్పించారు.మాజీ కేంద్ర మంత్రివర్యులు,ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు,1969 తెలంగాణ ఉద్యమ నాయకులు కీర్తిశేషులు.డాక్టర్.మల్లికార్జున్ గౌడ్ 21వ వర్ధంతిని పురస్కరించుకుని నల్లగండ్ల గ్రామంలోని వారి (బాబాయ్)సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రీ క ృష? యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మరియు రాష్ట్ర ప్రజలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఏసుప్రభువు బోధనలు శాంతి, ప్రేమ సౌభ్రాత ృత్వం సహనం ఎప్పటికి అనుసరణీయమని అన్నారు. క్రిస్టియన్ సోదరులు సంతోషంతో ఆనందోత్సహాలతో క్రిస్మస్‌ను జరుపుకోవాలని ఆకాక్షించారు క్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించి సమాజ అభివ ృద్ధికై అందరు పాటుపడాలని పేర్కొన్నారు క్రీస్తు బోధనలు ఆచరనీయమని కరుణ ప్రేమ క్షమ సహనం దాత ృత్వం త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు మానవాళిని సత్య మార్గం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు

# మాజీ కేంద్ర మంత్రి మల్లికార్జున్ గౌడ్ కు నివాళులు అర్పించిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది డిసెంబర్ 24 (ప్రజాగొంతుక) :



దివంగత మాజీ కేంద్ర మంత్రి మల్లికార్జున్ గౌడ్ 22 వ వర్ధంతి సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మంగళవారం నల్లగండ్ల లోని మల్లికార్జున్ గౌడ్ ఘాట్ వద్ద ఆయన భార్య భాగ్యలక్ష్మి ,ఆయన బాల్య మిత్రుడు బి ఎన్ చారి,కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లతో కలిసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మల్లికార్జున్ గౌడ్ పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శప్రాయమని , ఆరుసార్లు లోక్‌సభ సభ్యుడిగా పనిచేశాడు అని. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున 5వ లోక్‌సభ, 6వ లోక్‌సభ, 7వ లోక్‌సభ, 9వ లోక్‌సభ, 10వ లోక్‌సభ, 11వ లోక్‌సభలలో పార్లమెంట్ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించారన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి నాలుగు సార్లు, మెదక్ లోక్‌సభ నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎన్నికయ్యాడు. రైల్వేలు, విద్య, సాంఘిక సంక్షేమం, సమాచార – ప్రసార, రక్షణశాఖలకు కేంద్ర మంత్రి, కేంద్ర రాష్ట్ర మంత్రి హోదాలో భారత కేంద్ర ప్రభుత్వంలో పనిచేశాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు,చింతకింది రవీందర్ గౌడ్, నరేందర్ గౌడ్,విషు? వర్ధన్ రెడ్డి, పాండు గౌడ్, రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# అమిత్‌షా వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి...

కలెక్టరేట్ లో నిర్వహించని కాక వర్ధంతి వేడుకలు...పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీక ృష?

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై పార్లమెంటులో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీక ృష? కోరారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గ ృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ వంశీక ృష? మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపశిల్పి అయిన అంబేద్కర్ గురించి అమిత్‌షా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.ఈ వ్యాఖ్యల ద్వారా అమిత్‌షా తన మనువాద ద ృక్పథాన్ని బయటపెట్టారన్నారు.కోట్లాది దళిత, బడుగు,బలహీన వర్గాల ప్రజల ఆత్మగౌరవానికి అంబేద్కర్ ప్రతీక అన్నారు.ఆయనను అవమానిస్తే దేశ ప్రజలను అవమానించేనట్లే అన్నారు.ప్రపంచ స్థాయిలో ఎంతో గుర్తింపు తెచ్చుకున్న పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచే విధంగా అవహేళన చేసి మాట్లాడటాన్ని ఖండిస్తున్నామన్నారు.అమిత్‌షాకు హోం మంత్రిగా కొనసాగే హక్కులేదని తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.సంఖ్యా బలం ఉందని ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తు ఊరుకోమన్నారు.అమిత్‌షా తన వ్యాఖ్యలను విరమించుకోకపోతే శాంతిమార్గంలో నిరసనలు చేస్తామని తెలిపారు. దేశంలోను,రాష్ట్రంలోను ఇటు పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలో గడ్డం వెంకటస్వామి (కాకా) అన్ని వర్గాల ప్రజలను అభ్యున్నతి క ృషి చేసిన మహనీయుడని ప్రశంసించారు.దేశం గర్వించదగ్గ గొప్ప దళిత నేతగా,ఎన్నో ఏండ్లు పార్లమెంట్ సభ్యునిగా కొనసాగారని వెల్లడించారు.ఆయన సేవలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా వెంకటస్వాని (కాక) వర్ధంతి వేడులకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో నిర్వహించారని పేర్కొన్నారు.కాని పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో అధికారికంగా కాక వర్ధంతి వేడుకలు నిర్వహించకపోవడం బాదాకరమన్నారు.ప్రభుత్వం చేపడుతున్న పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడి నైనా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు.ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేంవత్ రెడ్డి ద ృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప-సురేందర్,కాంగ్రెస్ నాయకులు భూషనవేణి రమేష్ గౌడ్,సజ్జాద్,ఉనుకొండ శ్రీదర్ పటేల్,దళిత సంఘాల నాయకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం ఇందిరమ్మ ఇండ్లు

ఎస్టి సెల్ మండల అధ్యక్షులు,మార్కెట్ డైరెక్టర్ రాంచందర్ నాయక్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం పరిధిలోని గోరిగడ్డ తాండలో పరిగి రాంమోహన్ రెడ్డి ఆదేశాలతో ప్రతిష్టత్మాకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సర్వే నిర్వహించినారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన సందర్భంగా గతండాలలో అధిక మొత్తంలో పెద్ద ఎత్తున ఇల్లు లేని నిరుపేదలను గుర్తించడం జరుగుతుందని కార్యదర్శి అన్నారు.ఈ సందర్భంగా సెల్ మండల అధ్యక్షులు,మార్కెట్ డైరెక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం చేయని పని కాంగ్రెస్ చేస్తుందని అదేవిధంగా 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అనేక హామీలు పనులు ఒక్క ఏడాదిలోనే కాంగ్రెస్ చేస్తుందని చెబుతూ గతంలో తెలంగాణ రాకంటే ముందు ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు అప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన ఇండ్లు అప్పటినుండి పది సంవత్సరాలు ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ఎన్నో బూటకపు మాటలు చెప్పి ప్రజలను నట్టేట ముంచాడు అదే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక ఏడాదిలోనే అనేక హామీలు అమలు చేస్తూ నిజమైన నిరుపేదలను గుర్తించి ప్రజలు కట్టుకోవడానికి ఇల్లు మంజూరు చేయడం జరిగింది.గణపురం గ్రామాల్లో కూడా ఉదయం నుండి రాత్రి వరకు ప్రతి గడపగడప తిరుగుతూ నిజమైన లబ్ధిదారులను గుర్తిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల యాప్ లో సెక్రటరీ ద్వారా ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుంది.కచ్చితంగా పేదలకు అందే విధంగా క ృషి చేస్తున్నాం పేదల కోసమే నిలబడతాం.పేదల పక్షాన వారికి న్యాయం చేకూరుస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బాల్య, కిషన్,తండా వాసులు,మహిళలు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే

## జనగామ ఎమ్మెల్యే దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

### మాజీ సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంప్రజా నాయకుడు ,జనగామ నియోజకవర్గ ప్రజల ఆపద్భాంధవుడు జనగామ ఎమ్మెల్యే పల్లా నీలిమా రాజేశ్వర్ రెడ్డి దంపతులకు బచ్చున్నపేట మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి రైతుల ప్రక్షాళన నిలబడి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కీలకపాత్ర ను పల్లా రాజేశ్వర్ రెడ్డి పోషించారని అన్నారు. ఇప్పుడు జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేకున్నా ప్రతిపక్షంలో ఉండి అధికార పార్టీతో పోటీపడి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. జనగామ నియోజకవర్గం ప్రజలకు వారి సొంత ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందించి ఆర్థికంగా ఆదుకుంటున్నారని అన్నారు.వారి నాయకత్వంలో జనగాం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని ఈ సందర్భంగా మరోసారి జనగామ ఎమ్మెల్యే పల్ల నీలిమ రాజేశ్వర్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలియజేశారు.

# విధి నిర్వహణలో ఉన్న కాప్రా రెవిన్యూ ఇన్స్పెక్టర్ పైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



ప్రజాగొంతుక న్యూస్ డిసెంబర్ 24, జవహర్ నగర్ ప్రతినిధి. జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధి నందు గల ప్రభుత్వ భూములను పరిరక్షించే కొరకై విధి నిర్వహణలో భాగంగా సర్వే నెంబర్ 645, 646 ప్రభుత్వ భూమి దేవేందర్ నగర్, జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధి నందు గల కొత్తగా వెలసిన (3) అక్రమ కట్టడాలను ఉదయం సమయం సుమారు 12:15 మధ్యాహ్నం గంటల ప్రాంతంలో తొలగించే క్రమంలో కాప్రా రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ పై దుండగులు జరిపిన దాడిని ముక్త కంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నా%శీ%. ఇట్టి చర్య హెయమైనదిగా, క్షమార్హం కాదనిగా తెలియజేస్తూ, దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, ఇట్టి చర్యలు పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు, ఉన్నతాధికారులు చూడాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో టిజిటిఎ రాష్ట్ర అధ్యక్షుడు రాములు, సెక్రటరీ జనరల్ సెక్రటరీ పూల్ సింగ్, జనరల్ సెక్రటరీ పాక రమేష్, రాష్ట్ర టిజిఆర్ఎస్ఎ ప్రెసిడెంట్ రాంరెడ్డి, జనరల్ సెక్రటరీ బిక్షం, టిజిటిఎ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రాజేష్, సెక్రటరీ హసీనా ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహించిన వార్డెన్ కు షోకాజ్ నోటీసులు

ప్రజా గొంతుక గోపాల్ పేట: మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఎస్సీ వసతి గృహం లో నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్ జైపాల్ రెడ్డి మరియు ఇతర స్టాఫ్ అందరిపై ఎస్సీ షెడ్యూల్ కులాల జిల్లా అధికారి మల్లిఖార్జున్ మంగళవారం షోకాస్ నోటీసులు జారీ చేశారు. సోమవారం రోజు రాత్రి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువకులు వెళ్లి అక్కడి పరిస్థితులు గమనించగా అక్కడ వార్డెన్, వాచ్మెన్ మరియు స్టాఫ్ ఎవరు లేకపోవడంతో పిల్లలు రాత్రి వేళల్లో ఇబ్బంది పడుతున్నారని అనారోగ్యానికి గురైన వారిని పట్టించునే వారు లేరని తెలిసి తక్షణమే వారు స్థానిక ఎమ్మెల్యే మెగారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి షెడ్యూల్ కులాల జిల్లా అధికారిని హాస్టల్ దగ్గరికి పంపించడం జరిగింది. అక్కడున్న పరిస్థితులు పిల్లల ద్వారా తెలుసుకొని పూర్తి వివరాలు సేకరించి వార్డెన్ జైపాల్ రెడ్డి మరియు ఇతర స్టాఫులకు షోకాస్ నోటీసులు జారీ చేయడం జరిగింది. ఇక మీద ఇలా జరగకుండా చూసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించారాదని వారికి ప్రభుత్వం అందించే అన్ని రకాల వసతులు వారికి అందించాలన్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ యువకులు ఎమ్మెల్యే మెఘారెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంకి రమేష్, కొంకలి మల్లేష్, కొంకలి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# గుర్రపు బాలరాజును సన్మానించిన జంగిటి విద్యనాథ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రెటరీగా బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన గుర్రపు బాలరాజును నియమించడంతో హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ శాలువలతో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపు బాలరాజు పద్మశాలి సంఘంలో రాష్ట్ర స్థాయిలో పదవి పొందడం గొప్ప విషయమని ఇలాంటి పదవులు ఇంకా ఎన్నెన్నో రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి, రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చున్నపేట మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అల్వాల రమేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరుణ, ప్రేమ, దాతృత్వం, త్యాగం వంటి వాటిని క్రీస్తు తన జీవితం ద్వారా మానవాళికి అందించించిన గొప్ప సందేశాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు కరుణామయుడి ఆశీస్సులు, దీవెనలు లభించాలని ఆకాంక్షించారు. ప్రేమ అన్నది మానవ లక్షణమని, సాటి మనిషి పట్ల ప్రేమను, కనికరాన్ని కలిగి ఉండాలని క్రీస్తు మనకు బోధించారన్నారు. లోకానికి నిస్వార్ధ సేవా మార్గాన్ని సూచించారని కొనియాడారు.

# గుర్రపు బాలరాజు సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంతెలంగాణ రాష్ట్ర పద్మశాలి జాయింట్ సెక్రటరీ గుర్రపు బాలరాజునీ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అల్వాల రమేష్ ,పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి లు శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం నుండి రాష్ట్ర స్థాయిలో పదవి రావడం సంతోషకరమైన విషయం అని ఇంకా రానున్న రోజుల్లో మరెన్నో పదవులు రావాలని ఆ దేవుడి కృప అతనిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న రామ చర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి ,దాచేపల్లి రాజయ్య,కళ్లెంరమేష్,భాస్కర్,యూసుబ్, రాపెల్లి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు జెసిబి లో చెలరేగిన మంటలు





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండలంలోని కేసి రెడ్డి పల్లి గ్రామంలో ఆరే రవికుమార్ కు చెందిన జెసిబి ప్రమాదవశత్తు షార్ట్ సర్క్యూట్ కు గురై సోమవారం తెల్లవారుజామున దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే జెసిబి పనులు ముగించుకొని సాయంత్రం ఇంటి వద్ద పార్కు చేయగా సోమవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరగడంతో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన స్థానిక ప్రజలు నీటితో మంటల ఆర్పే ప్రయత్నం చేశారు. కాగా అప్పటికే జెసిబి లోపలి భాగంలో పూర్తిగా కాలిపోయింది. దాదాపు రూ. 3 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

# మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలందేశంలో సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక మంది నిర్వహించుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవసోదరులకుహృదయపూర్వకంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అన్ని కులాలు, మతాలు సంప్రదాయాలను తమ ప్రభుత్వం గౌరవిస్తుందని అన్నారు.క్రిస్మస్‌ను అధికార పండుగా రాష్ట్రమంతా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలతో పాటు, కాంగ్రెస్ పార్టీఅభిమానులకు ఈ క్రిస్మస్ పండుగ ఎంతో ముఖ్యమైనదని అన్నారు. అలాగే ఏసు ప్రభువు ఇచ్చిన సందేశం లో అన్ని అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని అన్నారు.

## చాక్ పీస్ పై క్రిస్మస్ బొమ్మలు గీసిన...సూక్ష్మ కళాకారుడు ఆడెపు రజనీకాంత్




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :ఓదెల మండలం లోని మడక గ్రామానికి చెందిన చిత్రకళా ఉపాధ్యాయుడు సూక్ష్మ కళాకారుడు ఆడెపు రజనీకాంత్ క్రిస్ మస్ పండుగను పురస్కరించుకుని చాక్ పీస్ పై 3 సెంటీమీటర్ల ఎత్తు, 3 సెంటీమీటర్ల వెడల్పున్న ఏసుక్రీస్తు ను,2 మిల్లిమీటర్ల ఎత్తు 2 మిల్లీ మీటర్ల వెడల్పున్న'హ్యాపి క్రిస్మస్ అనే ఆంగ్ల లక్షరాలను సుమారు 3 గంటల పాటు శ్రమించి తయారు చేశాడు.అదేవిధంగా ఒక సెంటీమీటర్ ఎత్తు, ఒక సెంటీమీటర్ వెడల్పు ఉన్న (క్రిస్మస్ స్టార్ ను, పిల్లలకు బహుమతులు తీసుకు వచ్చే శాంటాక్లాజ్ ను 3.5 సెంటీమీటర్స్ మరియు 3.7 సెంటీమీటర్స్ ఎత్తు, 0.8 సెంటీ మీటర్ల వెడల్పుతో 2సి. ఏం 3%ఎవ% 21 సి.ఎం 36 క్రిస్మస్ ట్రీలను సుమారు 4 గంటల పాటు శ్రమించి గుండు పిన్ను సహాయంతో చాక్ పీస్ పై స్కల్పరింగ్ స్క్యాల్పటూరింగ్ ఆర్ట్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రజనీకాంత్ ను పలువులు అభినందించారు.

## పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి...

### జిల్లా వర్కింగ్ అధ్యక్షులు సీపెల్లి రవీందర్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :తెలంగాణ గ్రామ పంచాయతీ సిబ్బందిని అందరినీ పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని జీఓ నెం. 51 సవరించాలి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. కేటగిరీల వారీగా వేతనాలను పెంచాలి. కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలి. బకాయి వేతనాల చెల్లించాలని తదితర సమస్యలపైన ఈరోజు ధర్మారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ రమేష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ అధ్యక్షులు సిపెల్లి రవీందర్ మాట్లాడుతూ,, పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వం స్పందించి తక్షణమే గ్రామ పంచాయతీ కార్మిక, ఉద్యోగ సంఘాల జెవిసి తో చర్చలు జరపాలని డిశంబర్ 6న ప్రభుత్వనికి విన్నవించినప్పటికి ఏమాత్రం సమస్యలపైన దృష్టి పెట్టనందున సమస్యల పరిష్కారానికై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన – పోరాటాలతో పాటుగా దిశంబర్ 27-28 తేదిలలో రెండు రోజుల పాటు టోకెన్ సమ్మెకు వెళ్ళుతున్నామని అన్నారు.అయినప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే 2025 జనవరి 4 తరువాత ఏరోజునుండైన నిరవధిక సమ్మెకు సిద్ధమౌతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో 12,790 గ్రామ పంచాయితీల్లో సుమారు 60,000 మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె పకృతి వనాలు, వైకుంఠధామాలు, డ్రైవర్లు, ఆఫీసు నిర్వహణ తదితర పనుల్లో వివిధ కేటగిరీల వారీగా పనులు చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తున్నారు. 2018 సంవత్సరంలో గత రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.51ని విడుదల చేసి సిబ్బంది వేతనాలను రూ.8,500/-లకు పెంచింది. వేతనాలు పెంచుతూనే పంచాయతీ కార్మికుల మెడకు ఉరితాళ్ళను బిగిస్తూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. మల్టీపర్పస్ వర్కర్లుగా మార్చిన తరువాత ఎవరైనా ఏపనినైనా చేయాలనే నిబంధన పెట్టి కార్మికులపై ఒత్తిడి పెంచి బలవంతంగా పనులు చేయించడంతో ఇతర పనులపై వారికి నైపుణ్యం లేక అనేక జిల్లాలలో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తున్నారని అన్నారు.మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడం లేదు. దీంతో ఆ కార్మికుల కుటుంబాలను ఆదుకోనే దిక్కులేక రోడ్డున పడ్డాయి. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 51 ని సవరించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మండల అధ్యక్షులు ఆకుల రాజయ్య,నాయకులు రాజేశ్వరి,గాజుల వెంకటి,నర్సయ్య,మురళి,అనసూర్య,పుష్పలత,బడుగు వెంకటి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు అందించాలి



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :రామగుండం ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న 350 పడకల ఆసుపత్రి పనులు రాబోయే 10 నెలలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష రామగుండంలో నూతనంగా నిర్మాణం అవుతున్న ఆసుపత్రి పనులను, గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని, రామగుండం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష రామగుండంలో 350 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను తనిఖీ చేసి పనుల పురోగతి వివరాలను తెలుసుకున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ దశలో ఉన్న పనులు వేగవంతం చేయాలని, ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యం ప్రకారం సకాలంలో పూర్తి చేసి ప్రజలకు 10 నెలలలో అందుబాటులోకి నూతన ఆసుపత్రి భవనాన్ని తీసుకుని రావాలని అన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలోని జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, ఈ.ఎన్.టి, డెంటల్, ఏ.ఆర్.టి సెంటర్, న్యూ బ్లాక్ లను పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రి సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని అన్నారు. ఆసుపత్రిలో రోగులకు నిర్వహించే వివిధ పరీక్షల ఫలితాలు వెంటనే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. టిఫా స్కానింగ్ సేవలు గర్భిణీ మహిళలు విస్తృతంగా వినియోగించుకునేలా చూడాలని అన్నారు. ఆస్పత్రిలోని పేషంట్లతో మాట్లాడి వారికి ఏ విధమైన సేవలందితున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ఔట్ పేషంట్ సేవలు వివరాలను తెలుసుకున్న కలెక్టర్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మన ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అందించాలని అన్నారు. అనంతరం రామగుండం తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓటరు జాబితాలో వచ్చిన దరఖాస్తుల స్థితిగతులు, ధరణి దరఖాస్తుల వివరాలను తెలుసుకొని పెండింగ్ లో ఉండకుండా చూడాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగుండం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్, ఆసుపత్రి ఆర్.ఎం.ఓ అప్పారావు, డిప్యూటీ తహసిల్దార్ ఈశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే విద్యుత్ డిమాండ్ కు

## అనుగుణంగా నిర్దిష్టమైన చర్యలు...

### సూపరింటెండెంట్ ఇంజనీర్ కంకటి మాధవరావు

నూతనంగా 160 ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, 74 ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

రాబోయే విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నిర్దిష్టమైన చర్యలు చేపట్టామని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కంకటి మాధవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత వేసవి కాలం డిమాండ్ దృష్టిలో పెట్టుకొని రాబోయే వేసవి కాలంలో పెరగబోయే విద్యుత్ డిమాండ్ అంచనా మేరకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, గతంలో గరిష్ట డిమాండ్ ఉన్న సమయంలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ (డి.టి.ఆర్) పై లోడ్ భారం ఎంత ఉందో టెస్టర్ రీడింగ్ తీసుకొని దానికి అనుగుణంగా నూతనంగా 160 ట్రాన్స్ ఫార్మర్ లు అమర్చడం జరుగుతుందని, లోడ్ ప్రకారం 74 ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచుతున్నామని అన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అందించేందుకు 33కేవి ఇంటర్ లింకింగ్ లైన్ వ్యవస్థ పటిష్ట పరుస్తూ ప్రతి ఒక్క 33/11 కేవి సబ్ స్టేషన్ కు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి అవసరమైన పనులు పూర్తి చేస్తున్నామని, ఓవర్ లోడ్ ఉన్న 33కేవి, 11 కేవి ఫీడర్లను గుర్తించి లోడ్ రిలీఫ్ చేసేందుకు లోడ్ బదలాయింపు చేస్తున్నామని తద్వారా లోడ్ భారం తగ్గి నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని అన్నారు.

విద్యుత్ అంతరాయాలు సంభవించినప్పుడు పట్టణంలో నిరంతర సరఫరా అందించేందుకు రింగ్ మెయిన్స్ వ్యవస్థను పరిష్క పరుస్తూ, 11కేవి ఫీడర్లకు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఫీడర్ల ద్వారా విద్యుత్ వినియోగ దారులకు అంతరాలు లేని విద్యుత్ సరఫరా ఇచ్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. 1273 డి.టి.ఆర్ నిర్వహణ చేపట్టామని తెలిపారు.

గత వేసవిలో ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని వచ్చే వేసవిలో వినియోగదారులకు మరింత మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు తెలంగాణ నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లోని ప్రతి ఉద్యోగి కంకణ బద్ధులై పనిచేస్తున్నారని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిది డిసెంబర్ 24 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు జన్మించిన రోజును క్రిస్టియన్లు ఎంతో భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారని చెప్పారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.